
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
మంగళవారం 15 ఏప్రిల్ 2025 : పేజీలు 8

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా

# రోడ్ల విస్తరణ తప్పనిసరి

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా రోడ్ల విస్తరణ తప్పనిసరి అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో మైదుకూరు రోడ్డు, మిగతా 2పేజీలో

# ఎస్సీ కార్పొరేషన్‌లో రుణ కళ!




మొదలైన దరఖాస్తుల స్వీకరణ

జిల్లాకు 828 యూనిట్లు మంజూరు

32 రకాల ప్రాజెక్టులకు రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు లోన్ సౌకర్యం..

ఈనెల 14 నుంచి మొదలైన దరఖాస్తుల స్వీకరణ

మే 10లోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి - ఎస్సీ నిరుద్యోగుల్లో తీవ్ర పోటీ..

కడప బ్యూరో - మేజర్ న్యూస్

ఎస్సీ కార్పొరేషన్ కింద ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేస్తోంది. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు లోన్, లబ్ధిదారుడి వాటా కలిసి ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందులో కడప జిల్లాకు సంబంధించి రూ.34.40 కోట్ల మేర రుణాలు ఇవ్వాలని సంకల్పించింది. 828 యూనిట్లను మంజూరు చేసింది. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం పొందిన వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేసుకోకూడదని నిబంధన విధించింది. రేషన్ రేషన్ కార్డు లేనిపక్షంలో ఏదైకటి తప్పనిసరిగా ఉండాలి. కార్డు ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే సరిపోతోంది. అర్హులైన అభ్యర్థులు ఈనెల 14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఇప్పటికే కోరారు. ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా షెడ్యూల్డ్ కులా(ఎస్సీ) యువత స్వయం ఉపాధి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. నిరు పేద కల్పన దిశగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రాష్ట్రవ్యాప్తంగా 20,692 మందికి రూ. 8626 కోట్లతో 32 రకాల స్వయం ఉపాధి పథకాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలుకు ఆమోదం తెలిపి, విధివిధానాలపై ఉత్తర్వులు జారీ చేసింది. స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు ఈ నెల 14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల మిగతా 2పేజీలో


ఎస్సీ కార్పొరేషన్ రుణాల జాతరకు ప్రభుత్వం తెర లేపింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ తరఫున ఒక్క ఏడాది కూడా నయాపైసా రుణం మంజూరు చేయకపోవడంతో ఎస్సీ వర్గానికి చెందిన యువత స్వయం ఉపాధి పొందే అవకాశాలు కూడా కోల్పోవాల్సి వచ్చింది. కార్పొరేషన్లు ఉనికి కోల్పోయాయి. దీంతో అన్ని కుల సంఘాల కార్పొరేషన్లకు జవసత్వాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు పెట్టుకొని జీవనం సాగించేందుకు రుణాలు ఇవ్వాలని సంకల్పించింది. ఇప్పటికే బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరుకు దరఖాస్తులు స్వీకరించి ప్రక్రియ సాగుతుండగా తాజాగా ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి విధి విధానాలను ప్రభుత్వం ఇటీవల జారీ చేసింది. ఈనెల 14 నుంచి రుణాల మంజూరుకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తోంది. మొత్తం 32 పథకాలను ఎంపిక చేసి వాటిలో స్థాయి ప్రకారం రూ.2 నుంచి రూ.10 లక్షల వరకు రుణం ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించింది. కడప జిల్లాకు సంబంధించి 828 యూనిట్లు మంజూరయ్యాయి. రూ.34.40 కోట్ల మేర రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఈమేరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

నవభారత నిర్మాత

# డాక్టర్ అంబేద్కర్

జోహార్లర్పించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కలెక్టరేట్ లో ఘనంగా 134వ జయంతి ఉత్సవ వేడుకలు



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :

నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని డా. బి.ఆర్. అంబెద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు, జేసీ అదితి సింగ్, ఇంచార్జి డీఆర్వో శ్రీనివాసులు, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర ఎస్సి ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లేశ్, జేసీ అదితిసింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపర మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెద్కర్ త్యాగానికి, కృషికి, మొండి

మృతుల కుటుంబాలకు

# అండగా ఉంటాం

కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

కడప బ్యూరో - మేజర్‌న్యూస్: కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్ సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందడంపై ఆమె విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన ఏఆర్ కానిస్టేబుల్ కు దగ్గరుండి మెరుగైన వైద్యమందించాలని ఎస్సీ అశోక్ కుమార్‌ను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. నడింపల్లి మిగతా 2పేజీలో



కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బిల్లును వెనక్కి తీసుకోవాలి 6లో

ప్రపంచ దేశాలకే మార్గదర్శి భీమ్ రావ్ అంబేద్కర్ 8లో

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా 3లో

అగ్నిమాపక సిబ్బంది

# సేవలు భేష్

సీఐ రోషన్



## రోడ్ల విస్తరణ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

కొర్రపాడు రోడ్డు, వినాయక నగర్ వంటి మాస్టర్ ప్లాన్‌లో వున్న అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగకరమైన రోడ్ల విస్తరణ పనులను మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అడ్డుకునే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. గత కొద్ది రోజులుగా మాజీ ఎమ్మెల్యే రోడ్లపైకి వచ్చి రోడ్ల వెడల్పును చేయనీయమని చెబుతుండడంతో పాటు, తనను వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారని, రోడ్లు వెడల్పు అనేది ప్రభుత్వం నిబంధనల ప్రకారం చేస్తుందని, కొర్రపాడు రోడ్డు వెడల్పు పనులు రింగ్ రోడ్ వరకు చేస్తామని, ప్రభుత్వం టిడిఆర్ బాండ్లను స్థల యజమానులకు ఇస్తుందని, నష్టపోయిన వారికి ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించనుందని వివరించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులు తన గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కమాల్ బాష, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య, నాయకులు కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి జయంతి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** బార్ సభ్యుల సమక్షంలో డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా బార్ కమిటీ నిర్వహించారు. బార్ హాల్ ఆల్ నందు న్యాయవాదులు హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘనమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా హాజరు అయిన బార్ గౌరవ సీనియర్ సభ్యులు రామిశెట్టి శ్రీనివాసులు, మూలే నాగిరెడ్డి, జే. కే. చారి, కామనూరు శ్రీనివాసులు, గేట్టబోయిన బాలవెంకటయ్య, షేక్, ఇమామ్ భాష, షేక్ కరీముల్లా, పత్తి మనోహర్, బాబయ్య తదితరులు, బార్ అధ్యక్షులు సోమేసుల శివప్రసాద్, జనరల్ సెక్రటరీ ఆకుల వెంకట శివరామ్, జాయింట్ సెక్రటరీ చిలుంగారి కృష్ణమూర్తిలు డాక్టర్ అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలవేశారు. అనంతరం గౌరవ సభ్యులందరు పూలు చిత్రపటానికి సమర్పిస్తూ జయంతి శుభాకాంక్షలు తెలిపినారు. అలాగే కమిటీ వారు సభ్యులకు తేనేటి విందు అందచేశారు. ఈ సందర్బంగా గౌరవ సభ్యులందరు ప్రసంగిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబెద్కర్ గురించి, ఆయన జీవిత విశేషాలు, చరిత్ర, బారత రాజ్యాంగంలో అంబేద్కర్ నిర్వహించిన కృషి గురించి తమ ప్రసంగాలలో వివరించారు. ఈ కార్యక్రమములో గౌరవసభ్యులు అందరూ దివంగత భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ అంబెద్కర్ జయంతి సందర్బంగా జేజేలు పలుకుతూ నినాదాలు చేశారు. కార్యక్రమ అనంతరం గౌరవ బార్ కమిటీ వారు కార్యక్రమంలో పాల్గొన్న రాజశ్రీ బార్ సభ్యులకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

## అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి సవిత వ్యక్తంచేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఏఆర్ కానిస్టేబుల్‌కు దగ్గరుండి మెరుగైన వైద్యమందించాలని ఎస్పీ అశోక్ కుమార్ కు మంత్రి సవిత ఫోన్లో ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాల న్నారు. మృతుల కుటుంబాలకు ఎక్కడికక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పా టు చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ కు మంత్రి సవిత స్పష్టం చేశారు. మృత దేహాలకు త్వరితగతిన పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుం బాలకు అందజే యాలని ఆదేశించారు. అండగా ఉంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన "మేఐహెల్ప్‌యు" ఫౌండేషన్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని సోమవారం మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మండల కేంద్రంలో ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంబే ద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వ హించి, పుష్పమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణంలో ప్రతి యువకుడి పాత్ర కీలకమని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ అధికారి భాస్కర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్‌కు చెందిన సభ్యులు టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, ట్రెజరర్ భార్గవ్ సాయి, మనోహర్, రమణాచారి, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ ,సుమన్ బాబు మరియు తదితరులు సమూహంగా పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్‌కు.. రుణ కళ!

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. వచ్చేనెల 10వ తేదీ చివరి గడువుగా నిర్ణయించింది. ఇందులో కడప జిల్లాకు సంబంధించి రూ.34.40 మంజూరు కాగా అందులో రూ.13.57 కోట్లు సబ్సిడీ ఇస్తుండాగా, రూ.19.11 కోట్లు బ్యాంకు రుణంగా మంజూరు చేస్తోంది. మిగిలిన రూ.1.72 కోట్లను లబ్దిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను మండలస్థాయిలో పరిశీలన కమిటీలు, బ్యాంకు అధికారులు పరిశీలించి జిల్లా కమిటీలకు పంపుతారు. అనంతరం స్క్రీనింగ్ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసి స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేస్తారు. పూర్తి వివరాలను ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచారు. స్వయం ఉపాధి పథకాలకు రుణాల మంజూరు కోసం ఎస్సీ కార్పొరేషన్ మూడు కేటగిరీలుగా విభజించింది. రూ. 3 లక్షల లోపు పెట్టుబడి వ్యయం అయ్యే యూనిట్లను మొదటి రకం, రూ.3 నుంచి లక్షల లోపు రెండో రకంగా. రూ. 10 లక్షల పైగా పెట్టుబడి పెట్టే యూనిట్లను మూడో రకంగా విభజించింది. మొదటి రకంలో పూల బొకేల వ్యాపారం, వర్మి కంపోస్ట్ ఐటీ సర్వీసులు, వెబ్సైట్ డెవలప్మెంట్, ఎల్ఈడీ బల్బులు, ఎనర్జీ సేవింగ్ డివైజ్ల తయారీ కేంద్రాలు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ పనులు, వాటర్ బాటిల్ రీఫిల్, కియోస్క్ ప్యూరిఫికేషన్, వాటర్ రీసైకిల్, అప్ సైకిల్ వ్యాపారాలు ఈ కేటగిరి కింద అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యాపారాలకు ప్రభుత్వం 60 శాతం మేర సబ్సిడీ అందజేస్తోంది. బ్యాంకులు 35 శాతం మేర రుణ సదుపాయాన్ని కల్పిస్తాయి. మిగిలిన 5 శాతం అర్థం ఉన్నప్పుడు తన వాటాగా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. గరిష్టంగా లక్షవరకు ప్రభుత్వ సబ్సిడి పొందే అవకాశం ఉంది. టైప్–2 కేటగిరిలో రూ. 3 లక్షల రూపాయల కన్నా ఎక్కువ పెట్టుబడితో పెట్టే వ్యాపారాలను ఇందులో చేర్చారు. ఉదాహరణకు మొబైల్ రిపేర్, సబ్బుల తయారీ, కార్వాష్ తదితర 17 రకాల వ్యాపారాలను ఇందులో పొందుపరిచారు. రూ.3 నుంచి 5 లక్షల వరకు పెట్టుబడి వ్యయం అయ్యే అవకాశం ఉంది. 10,490 మందికి ఈ యూనిట్ల మంజూరు కోసం ఎస్సీ కార్పొరేషన్ లోన్లు మంజూరు చేయనుంది. ఈ పథకంలో సబ్సిడీగా 40 శాతం, బ్యాంకు లోన్ 55 శాతం, లబ్దిదారుడి వాటా 5 శాతం ఉంటుందని ప్రభుత్వం నిబంధనల్లో పేర్కొంది. అదేవిధంగా రవాణా రంగంలోకూడా రూ.3 నుంచి 10 లక్షల వరకు రుణాలు మంజూరు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించింది. మూడు చక్రాల ఆటో, నాలుగు చక్రాల ఆటో, కార్లు, గూడ్స్ వాహనాలను కొనుగోలు చేసి వాటి ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు రుణాలను మంజూరు చేయనుంది. అదేవిధంగా వ్యవసాయ రంగంలో అధునాతనంగా డ్రోన్లను వినియోగంతో ఉపాది పొందేందుకు రుణాలు అందజేయనుంది. సుమారు 182 మందికి రూ. 10 లక్షల వరకు లోన్స్ ఇవ్వనుంది. మూడో కేటగిరిలో రూ. 10 లక్షలకు పైన పెట్టుబడి అయ్యే ప్రాజెక్టులకు రుణాన్ని అందజేస్తోంది. ముఖ్యంగా ఈవీ బ్యాటరీ, చార్జింగ్ యూనిట్లను ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. యూనిట్ విలువ రూ. 20 లక్షల వరకు ఉంటుందని అంచనా విజ్ఞప్తంగా పది యూనిట్లకు రుణాన్ని వని అంచనా వేసింది. రాష్ట్ర కేటగిరిలో ప్రభుత్వ సబ్సిడీగా 40 శాతం, బ్యాంకు లోన్ 55 శాతం, మిగిలిన 5 శాతం లబ్దిదారుడి వాటాగా నిర్ణయించారు. కడప జిల్లాకు సంబంధించి టైప్–1 కింద 151 యూనిట్లు, టైప్–2 కింద 421 యూనిట్లు, ట్రాన్స్‌పోర్టు సెక్టార్ కింద 249, అగ్రికల్చర్ సెక్టార్ కింద 7 యూనిట్లు మొత్తం కలిపి 828 యూనిట్లను జిల్లాకు మంజూరు చేశారు. ఏదిఏమైనప్పటికీ గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యమైన కార్పొరేషన్లు ప్రస్తుత ప్రభుత్వంలో కొత్తగా రుణ కళను సంతరించుకుంటున్నాయి.

# నవభారత నిర్మాత డాక్టర్ అంబేద్కర్

(మొదటి పేజీ తరువాయి)

పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు నిదర్శనం అన్నారు. ఆయన మేథా నిరతికి రెండు చేతులు జోడించి హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న మహనీయల గురించి ఎన్ని రోజులు ప్రశంశించుకున్నా తరగనిది డా.బి.ఆర్.అంబేద్కర్ మహొన్నత వ్యక్తిత్వం అన్నారు. ప్రతి పౌరుడు.. దేశం పట్ల వారి బాధ్యతలను ఎప్పుడూ కూడా మరువరాదన్నారు. యావత్ ప్రపంచదేశాలు భారత రాజ్యాంగన్ని గౌరవిస్తున్నాయంటే అంబేద్కర్ గారి రాజ్యాంగ రచనా నైపుణ్యం ఎంతటిదో అర్థమవుతోందన్నారు. కులమతాలకు అతీతంగా ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని గౌరవ ప్రదంగా అనుసరిస్తున్నామని, అంత గొప్ప స్ఫూర్తి దాతకు ప్రతి ఒక్కరం ఋణపడి ఉన్నామని అన్నారు. డా. అంబెద్కర్ గారి స్ఫూర్తితో నడుస్తున్న రాజ్యాంగ వ్యవస్థలో ప్రస్తుతం మన దేశం ప్రపంచ ఏకానమీలో 5వ స్థానంలో ఉన్నందుకు గర్వాంగా వుందన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్య అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉందని... విద్యను సద్వినియోగం చేసుకుని, వివేకం పెంచుకుంటే.. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మరో అంబెడ్కర్‌గా ఎదగగలరన్నారు. జిల్లాలో పునరుద్దరణలో ఉన్న అంబేద్కర్ భవన్ త్వరలో నిర్వహణలోకి తీసుకురానున్నామన్నారు. అలాగే.. ఎస్సి కార్పొరేషన్ పరిధిలోని దళిత భూముల సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. తన మేధస్సుతో భారత జాతి నిర్మాణానికి మార్గదర్శనం చేసిన మహనీయుడని అన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహొన్నత మూర్తి అన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహొన్నత వ్యక్తి డా.బి.ఆర్. అంబెద్కర్ అని, నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ పరిరక్షణకు భారతీయ పౌరుడిగా కృషి చేయడం మన బాధ్యత అని వారు గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యు న్నతిని కాంక్షించి 26 నవంబర్ 1949న జాతికి/దేశానికి అంకితం చేసి.. ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవడం జరిగిందన్న విషయాన్ని మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివిధ హొదా ల్లో ఎన్నో సేవలు అందించిన ఆయన సేవలు.. యావత్ ప్రపంచానికి స్ఫూర్తి



దాయకం అని.. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడీ సరస్వతీ, మైనారిటీ, ఎస్సి కార్పోరేషన్ ఈడి డా. వి.బ్రహ్మయ్య మాట్లాడుతూ.. చదువు అనేది ప్రగతికి ప్రధాన మెట్టు.. అన్ని వర్గాల వారికీ అవసరమైన అవసరాలను, హక్కులను పొందుపరిచిన రచించిన రాజ్యాంగ గ్రంథం.. భవిస్యతరాలకు కూడా మార్గదర్శం అని గుర్తు చేశారు. వ్యవస్థను నిర్మించడం ఒక ఎత్తయితే.. ఆ వ్యవస్థను నడపించడం అంతే ముఖ్యం అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్. మల్లికార్జున, రాయలసీమ యాదవ కమ్యూనిటి వెల్ఫర్ వ్యవస్థాపక అధ్యక్షులు జి. నారాయణ యాదవ్, రాయలసీమ దళిత, గిరిజన మానవ హక్కుల వేదిక అధ్యక్షులు జె.వి. రమణ, చేతివృత్తుల ఐక్య వేదక పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, ఆర్.పి.ఐ. లీగల్ సెల్ చైర్మన్, అడ్వకేట్ వై. రమేష్ బాబు, ఎపి దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కె. రామాంజనేయులు, ఎమ్మార్పీ పార్టీ అధ్యక్షులు సంగటి మనోహర్, నవ్యాంధ్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కె. శరత్ బాబు, ఎపి దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు రెడ్డెన్న, డా. బాబు జగ్జీవన్ మూమెంట్ ఆఫ్ ఇండియా, కడప ప్రెసిడెంట్ బి. రెడ్డెన్న తదితర కుల సంఘాలు, పార్టీ నాయకులు అంబేద్కర్ జీవిత విశేషాలు, ప్రస్తుత పరిస్థితులపై ప్రసంగించారు. కార్యక్రమానికి ముందుగా.. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి.. అనంతరం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు అంబేద్కర్ జీవిత విశేషాలను తెలిపే వివిధ పుస్తకాలు, పత్రికలు, చిత్రాల గ్యాలరీనీ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం 135వ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆర్కే ర్యాలీ క్యాంపస్ లో, డిగ్రీ కళాశాల ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలు ప్రేమగా బాబాసాహెబ్ అని పిలుచుకునే అంబేద్కర్ జీవితం నేటికీ ఎంతోమందికి మార్గ నిర్దేశం చేస్తూ దిక్సూచిగా ఉంటుందనుటలో



అతిశయోక్తి కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి రవి కుమార్, డిన్ ఆకడమిక్ రమేష్ కైలాష్ కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మైదుకూరు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు ఎద్దుల వసంత్, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉబ్బరపు సురేష్‌ల సమక్షంలో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మున్సిపాలిటీ కడప రోడ్డు పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు చెవుల తిరుపాల్ అధికార ప్రతినిధి రాజశేఖర్, మైదుకూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్యామ్, ఉపాధ్యక్షులు పవన్, సునీల్, మండల అధ్యక్షులు జె.ఓబులేష్ దువ్వూరు మండల అధ్యక్షులు వినోద్ ట్రెజరర్ ఓబులేష్, నాయకులు ధవనం శీను, నాగులరపు శేఖర్, ఉప్పలపాటి కుమార్, పిల్లి సుబ్బయ్య, శంకర్, రాజేష్ పాల్గొన్నారు.

# రేపు పలు సబ్ స్టేషన్లలో విద్యుత్ అంతరాయం

**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలో 15వ తేది మంగళవారం ఉదయం నుంచి లింగాలలో 33 కేవి లైన్ వర్క్ జరుగుతున్న కారణంగా ఉద యం 6.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంట వరకు 33 కేవి లింగాల, చిన్నకుడాల, రామనూతల పల్లి మరియు గుణకనపల్లి సబ్ స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావున దయచేసి రైతులందరూ సహకరించవలని లింగాల, వెలిదండ్ల విద్యుత్ ఏఈ రమేష్ బాబు, తెలిపారు.

# భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగా వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ కృషి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగా వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ కృషి వుందని ఆంధ్ర ప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్.షాకీర్ హుస్సేన్ అన్నారు. ప్రపంచ మేధావి, భారత రత్న, భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సోమవారం ఆంధ్ర ప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రొద్దుటూరు మైదుకూరు రోడ్డు లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి దివ్యాంగులు ఘన నివాళులు అర్పించారు. భారతీయ సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనియమని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగా వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ కృషి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి సభ్యులు ఎద్దు సుబ్బరాయుడు, హనుమంతు, మహమ్మదుల్లా పాల్గొన్నారు.

# కొబ్బరి చెట్టుపై పడిన పిడుగు



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలోని వరదరాజుల రెడ్డి ఇంటి ఆవరణలో ఉన్న కొబ్బరి చెట్టుపై సోమవారం సాయంత్రం పిడుగు పడింది. పిడుగుపాటుకు కొబ్బరి చెట్టు నుంచి మంటలు చెలరేగాయి. నిప్పురవ్వలు సమీపంలోని అరటి పంటకు వ్యాపించడంతో గ్రామస్థులు అప్రమత్తమై మంటలను అదుపు చేశారు. పిడుగుపాటుతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని గ్రామస్థులు తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** గంజాయి, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, ప్రొద్దుటూరు డీఎస్పీ పి.భావన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు టౌన్ శివారులో గంజాయి సేవనం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో నిఘా ఉంచేలా చర్యలు చేపట్టారు. ఆయా ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. అనుమానస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడం తో పాటు గంజాయి ని సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. ఆదివారం టౌన్లోని ఎర్రగుంట్ల రోడ్డు, పాలకేంద్రం, పెన్నా నది పరివాహక ప్రాంతం, చిన్నసెట్టిపల్లి రోడ్, అమృత నగర్, పెద్దశెట్టిపల్లి గ్రామ పరిసరాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానాస్పదంగా సంచరించే వారిని గుర్తించే చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను క్షుణ్ణంగా విచారిస్తున్నారు. ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి, స్పెషల్ పార్టీ సిబ్బంది, డ్రోన్ ఆపరేటర్ పాల్గొన్నారు.

# కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని కృష్ణ శారద జూనియర్ కళాశాలలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు ఢిల్లీ నుంచి గల్లీదాక దేశం యావత్తు కులమతాలకు, పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా జయంతి వేడుకలు జరుపుకుంటారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అంటరానితనము కుల వివక్షను నిర్మూలించడానికి పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. రాజ్యాంగంలో వెనుకబడిన తరగతుల వారికి షెడ్యూల్ తెగలు కులాల వారికి చదువు. ఉద్యోగాల్లో. రాజకీయాల్లో. రిజర్వేషన్ కల్పించడం జరిగిందని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు దేశంలో ఎక్కడా లేని విధంగా విజయవాడలో డాక్టర్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహాన్ని నిర్మించడం జరిగిందని, అలాగే ఆడిటోరియాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ అంబేద్కర్‌కు టిడిపి నాయకుల ఘన నివాళి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం కలెక్టరేట్ లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ దళితుల ఆశాజ్యోతి అయినప్పటికీ అందరి వాడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే, రాజ్యాంగాన్ని గౌరవించినట్లు అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిపి గుర్రప్ప, ఓబులేసు, రాజశేఖర్, శివ, అమీర్, కాసిం, లోకేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలో చిన్న దండ్లూరు గ్రామ సచివాలయంలో సర్పంచ్ చింతా పులిరాయుడు అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపురానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈఓ,పిఆర్డి రహంతుల్లా, చిలమకూరు గ్రామలలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఓబులేసు ఆధ్వర్యంలో ఇందిరా కాలనీ లోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కేకులు మిఠాయిలు పంచిపెట్టారు ,అదే గ్రామంలో రాజరాజేశ్వరి అనాథ వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమంను మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వారధి యాకోబు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించేందుకు అంబేద్కర్ 60 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేశారని తెలిపారు. అందరికీ ఆమోదయోగ్యంగా, సమన్యాయంగా రాజ్యాంగం రూపకల్పన చేశారని వివరించారు. ప్రస్తుతం ఉన్న పాలకుల తీరు రాజ్యాంగాన్ని అగౌరవపరిచేలా ఉందని అన్నారు. మత రాజకీయాలు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లింగాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎగువ లింగాల అంగన్వాడి కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి 134వ జయంతిని జరుపుకున్నారు. బాబాసాహెబ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 ఏళ్ల క్రితం డాక్టర్ అంబేద్కర్ ఒక పేద వర్గానికి చెందిన అంబేద్కర్ ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన అంబేద్కర్ అభినందనలు తెలుపుతూ ఈరోజు మనం ఇంత స్వేచ్ఛగా స్వతంత్రంగా మన ఇష్టం పరచిన ఉన్నాము అంటే అంబేద్కర్ ఇచ్చిన ఘనత అని అన్నారు. ఈ రాజ్యాంగం తెచ్చిన కర్త డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు బలస ముద్రం బాబు, ట్రెజరర్ సాకే చిన్న పుల్లయ్య, సభ్యులు రామకృష్ణతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెద్దపులి వాహనంపై దర్శనమిచ్చిన రామలింగేశ్వర స్వామి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామునిచే ప్రతిష్ఠితమైన రామేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు సోమవారం ఉదయం 7 గంటలకు ప్రధాన కలశ పూజ, హొమం, అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దేవస్థానం నందు లలితా సహస్రనామ స్తోత్ర కుంకుమార్చన, దశ హారతులు అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారు పెద్దపులి వాహనంపై రామేశ్వరం పుర వీధుల్లో మేళతాళాలు, మంగళ వాయిద్యములతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక స్థానిక మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్లోని మోహు గ్రామంలో జన్మించిన, ఆయన చనిపోయి నేటికి 134 సంవత్సరాలు గడిచినప్పటికి భారత దేశ ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నారని తెలిపారు. ఆయన ఆయన ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త,రాజకీయ నాయకుడు మరియు దేశ ప్రజాస్వామ్య చట్టాన్ని రూపొందించంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు దేశంలో అన్ని మతాల వారికి స్వేచ్ఛగా జీవించుటకు తమకు తోచిన మతంలో ఉండే స్వేచ్ఛ మాట్లాడే స్వేచ్ఛ కల్పించిన గొప్ప మహా నాయకుడు స్వాతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేసిన మహానుభావుడు సమాజంలో అసమానతలు ధ్వంసం చేయకపోతే దేశానికి నిజమైన స్వాతంత్రం లేదు అన్నారు నన్ను ద్వేషిచ్చిన వారిని మరిచిపోతానని, కానీ తనను నమ్మిన వారిని ఎన్నటికీ మర్చిపోనని, కుల వ్యవస్థను సమాజం నుంచి తొలగించకపోతే సమాజం అభివృధి చెందదని, మానవ హక్కుల పట్ల గౌరవం ఉన్నప్పుడే నిజమైన స్వేచ్ఛ, ప్రతి పౌరునికి భావ ప్రకటన స్వేచ్ఛ ఇస్తూ ఆర్టికల్ 19 ని రూపొందించారని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రాథమిక హక్కుల్ని పార్లమెంట్ కూడా ఉల్లంఘించే పరిస్థితి లేకుండా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం, రాయలసీమ ఇంచార్జి అయూబ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, కార్యదర్శి రఫీ, అస్లం, అల్లాబకాష్,ముక్తియార్ జమాఅతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు షఫీ, సభ్యులు సమద్, మహబూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సిబ్బంది సేవలు భేష్


### సీఐ రోషన్

**కమలాపురం, మేజర్‌న్యూస్:** అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమని విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందిస్తారని సీఐ రోషన్ తెలిపారు సోమవారం కమలాపురం అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ ఎస్.కె రోషన్ హాజరయ్యారు. ముందుగా అగ్నిమాపక మృతవీరులకు నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన కరపత్రాలను విడుదల చేశారు. అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల జరిగే సమయంలో ఎంతో కష్టంతో కూడుకున్న ప్రజల ఆస్తి ప్రాణాలు కాపాడేందుకు తమ ప్రాణాలను డిస్కులో పెట్టినా సమస్యను పరిష్కరించ కృషి చేస్తానన్నారు స్వాతంత్రానికి ముందు బాంబే లో జరిగిన సిప్ ప్రమాదంలో 400 మంది అగ్నిమాపక సిబ్బంది మృతి చెందిన విషయం తెలిసినదే వారికి నివాళులర్పిస్తూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీ నుంచి వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన ఫోన్ చేసిన వెంటనే స్పందించి ప్రమాదలో ఉన్న వారిని కాపాడుతారని ఆయన తెలిపారు ఇటీవల కాలంలో ఆది నిమ్మాయ పల్లె పుష్పగిరిలో కమలాపురం సిబ్బంది రెస్క్యూటివ్ పనితీరు అభినందనీయం సీఐ రోషన్ ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

## అత్యున్నత ప్రమాణాలతో భారత రాజ్యాంగాన్ని పొందుపరిచిన అంబేద్కర్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అత్యున్నత ప్రమాణా లతో భారత రాజ్యాంగాన్ని పొందు పరిచిన వ్యక్తి అంబేద్కర్ అని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి సివి జయలక్ష్మి తెలిపారు. సోమ వారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయం తిని పురస్కరించుకొని ప్రొద్దుటూరు బిజెపి నాయకులు స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయం తి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యు న్నత ప్రమాణాలతో భారత రాజ్యాంగాన్ని పొందుపరిచి భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రొద్దుటూ రు పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర, మహిళా అధ్యక్షురాలు బొలిశెట్టి రెడ్డి ప్రసన్న, బిజెపి నాయకులు చలపతి, శ్రీశ్రీ, హరికృష్ణ, మోహన్, వేమన్నారని యాదవ్ శివ నాగిరెడ్డి రాగాల రమణయ్య, వెంకటేశ్వర ప్రసాద్, ముత్యాల శ్రీశ్రీ, వెంకటసుబ్బయ్య పలువురు క్రియాశీలక బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన నాగిశెట్టి పల్లె సర్పంచ్ వాకమల్ల అనంతరెడ్డి




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని నాగిశెట్టి పల్లె పంచాయతీలో గ్రామ సర్పంచ్ వాకమల్ల అనంతరెడ్డి. గ్రామ ప్రజల కోరిక మేరకు, పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా, చలివేంద్రాన్ని సోమవారం నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ చలివేంద్రం ద్వారా గ్రామస్థులకు, శీతల నీరు మరియు నీడతో ఉపశమనం కలిగించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్ర ప్రారంభ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనంతరెడ్డి మాట్లాడుతూ, “గ్రామ ప్రజల సౌకర్యం కోసం పంచాయతీ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని” తెలిపారు. ప్రజల అభివృద్ధే తన ప్రథమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.


## శివోహం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం రిటైర్డ్ ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ దివంగత మూల వెంకట రామిరెడ్డి జ్ఞాపకార్థం భార్య లక్ష్మీదేవి అమెరికాలో ఉంటున్న కుమారులు శ్రీకాంత్ రెడ్డి సుమంత్ రెడ్డి కోడళ్ళు లక్ష్మీ ప్రియ అంబర్ మనుమల్లు అర్జున్ రెడ్డి ఆర్యన్ రెడ్డి కుమార్తె జ్యోతిల సహకారంతో అన్న ప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 400 మంది పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారని ప్రతి సోమవారం అన్నప్రసాద సేవ నిరంతరం కొనసాగుతుందని శివోహం అన్న ప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం కావున సాటి మానవుల ఆకలి తీర్చే అన్నప్రసాద సేవ కార్యక్రమంలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా శివోహం అన్న ప్రసాద సేవా సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూల వెంకట్రామిరెడ్డి సోదరులు వేణుగోపాల్ రెడ్డి గజ్జల వెంకటేశ్వర రెడ్డి పాలూరు వెంకట సుబ్బారెడ్డి మరదళ్ళు అనురాధ శ్రీవాణి పద్మావతి బాల్య మిత్రులు రిజర్వ్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ నంద్యాల సుందర రామ్ రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ సాధు గోపాలకృష్ణ ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తిరుమల బాల సూర్యరావు రిటైర్డ్ ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ డి సుబ్రహ్మణ్యం శివోహం అన్నప్రసాద సేవ సంఘం ప్రతినిధులు మొండెం విష్ణు నారాయణ మురికూటి సూర్యనారాయణ రెడ్డి విజయ్ కుమార్ జగన్మోహన్ రెడ్డి లింగారెడ్డి దేవానందం ఈశ్వర రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే సమాన హక్కులు

### జనసేన పార్టీ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవి శంకర్



**వేంపల్లె, మేజర్ న్యూస్:** ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా నే దేశం లోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించబడ్డాయని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత,డా దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం స్థానిక వేంపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు జీవుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశా రని కొనియాడారు. దళిత వర్గాల ఆశాజ్యోతిగా వెలుగొందారని చెప్పారు. న్యా య కోవిదుడుగా రాజనీతిజ్ఞుడుగా ప్రపంచ వ్యాప్తం గా గుర్తింపు పొందిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని చెప్పారు. భారత రాజ్యాంగం ఉన్నంత వం ˇకు అంబేద్కర్ ప్రజల హృదయాల్లో ఉంటాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### మున్సిపల్ చైర్ పర్సన్ మార్పురి మేరీ




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని మున్సిపల్ చైర్ పర్సన్ మార్పురి మేరీ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో దాదాసాహెబ్ అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సృష్టి వల్ల బడుగు బలహీన దళిత వర్గాల అభ్యున్నతికి సాయాశక్తుల ప్రయత్నించారని ఆయన కలలను సాకరం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగమును రచించడం వల్ల ప్రతి పౌరుడు ఓటు హక్కు అనే ఆయుధాన్ని వినియోగించుకొని రాజ్యాంగ సవరణకు వీలు కల్పించి ఉన్నారని శతాబ్దాల కాలంగా ఉన్న రాచరికపు పాలనను అంతం చేసి ప్రజాస్వామ్య పద్ధతిని అమలులోకి తీసుకొచ్చారని భావితరాల వారికి ఈ విషయాలను గూర్చిన పరిజ్ఞానం పెంపొందించాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీరు తిరువెంగళప్ప , శానిటరీ ఇన్స్పెక్టర్ బాల నరసింహులు, సీనియర్ అసిస్టెంట్లు ఇస్సాకుబాబు,కళ్యాణ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివక్షను రూపుమాపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**అట్లూరు, మేజర్‌న్యూస్:** భారతదేశ రాజ్యాంగ నిర్మాత భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అట్లూరు మండలం లోని వేమలూరు గ్రామంలో అట్లూరు మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు తుమ్మలూరు మునెయ్య , నేటి దినపత్రిక సూర్య విలేకరి అట్లూరు తిరుపాల్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1891సం. ఏప్రిల్ 14న తన తల్లిదండ్రులకు 14వ సంతానంగా జన్మించిన అంబేద్కర్ దళిత వర్గానికి చెందినప్పటికి సమాజంలో అడుగడుగునా అవమానాలను ఎదుర్కొంటూ వివక్షకు గురిచేస్తున్నప్పటికీ తన జీవితంలో ఎదుర్కొన్నటువంటి చేదు అనుభవాలను పాఠాలుగా మార్చుకున్న మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు అంబేద్కర్ గుడికి బడికి ఎక్కడికి వెళ్లినా కూడా లోపలికి అందరితో వెళ్లి కలిసి కూర్చునేందుకు అనుమతిచ్చేవారు కాదని అంబేద్కర్ చిన్నతనం నుండి ఆయన అనుభవించిన వివక్ష ను సమాజంలో రూపుమాపి మార్పు తేవాలంటే చదువుతోనే సాధ్యమని గ్రహించడం వల్ల పట్టుదలతో చదివి ఎన్నో డిగ్రీలను కైవసం చేసుకున్నాడని పేర్కొన్నారు అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి దిక్సూచి అన్నారు చదువుకుంటే ఏదైనా సాధించగలరని నిరూపించాడని ప్రతి ఒక్కరూ కూడా రాజ్యాంగాన్ని చదవి రాజ్యాంగంపై పట్టు సాధించాలని అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరూ కృషి కూడా చేయాలని పేర్కొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పాల్గొని మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, వైకాపా పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి కోడి రమణల ఆధ్వర్యంలో సుందరంగా ముస్తాబు అయిన అంబేద్కర్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులు అర్పించి పార్నపల్లి కిషోర్ ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి జై భీమ్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గోటూరు చిన్నప్ప, ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, ఎస్సీ నాయకులు కోళ్ల భాస్కర్, కృష్ణ మూర్తి, సూరి, గోపాల్, కోలా ప్రసాద్ వైసీపీ సీనియర్ నాయకులు కోడి రమణ, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి,రంగాపురం మధు, విజయ్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
### అంబేద్కర్ ఆశయాలను కోనసాగిద్దాం

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ఆయన ఆశయాలు కొనసాగిద్దామని సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బ్రహ్మంగారిమఠం మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, బిజెపి మండల కార్యదర్శి చంద్ర ఓబుల్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, యం.ఆర్.పి.ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్‌రావు, పెద్దలు నారాయణ, అంకిరెడ్డి, చలపతి, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ నాడు భారత స్వాతంత్రానంతరం రాజ్యాంగ ఫలాలు బడుగు బలహీన వర్గాలు అందరికీ అందాలనే లక్ష్యంతో రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.

## స్వయం కృషికి, స్వీయ ప్రతిభకు నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్
### నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

పులివెందుల రురల్ మేజర్ న్యూస్ రాజ్యాంగ పరిరక్షణే నేటి ప్రతి భారతీయుని కర్తవ్యమని గుంటూరు జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు విజయ్‌కుమార్, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి అన్నారు. !సోమవారం గుంటూరు అనురాగ్ వృద్ధాశ్రమంలో స్వర్గీయ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకోని కేక్ కట్ చేసి,అక్కడ వృద్దులకు దుస్తులు,పండ్లు పంపిని చేయడము జరిగింధి. ఈ సందర్భంగా చిలక.విజయ్ కుమార్, మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ స్వయం కృషి,స్వీయ ప్రతిభతో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం కులాంతర వివాహాలను ఆయన ప్రోత్సహించారు. స్వయంగా తానే శారదా కబీర్ అనే బ్రాహ్మణ మహిళను రెండవ వివాహం చేసుకున్నారు. అంబేద్కర్ అందరి వాడు.కానీ కొందరు పనిగట్టు కొని ఆయనను కొందరివాడుగా ప్రచారం చేస్తున్నారు.ఇది ఆయన ప్రతిష్టను తగ్గించడమే అవుతుంది అన్నారు. ఆయన సారథ్యం లో రచింపబడిన భారత రాజ్యాంగ సౌధం ప్రజా స్వామ్యం,లౌకిక వాదం,సామ్యవాదం,గణతంత్ర రాజ్యం అనబడే నాల్గు స్థంభాల మీద,న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం అనబడే నాల్గు దూలాల మీద నిర్మించబడింది. కాంగ్రెస్ పార్టీ ఇన్నాళ్లు ఈ రాజ్యాంగ సౌధాన్ని కాపాడుతూ వచ్చింది. కానీ మోడీ పాలనలో ఈ స్థంభాలు,దూలాలు బీటలు వారుతున్నాయ్.ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగ సౌధం కూలిపోతుంది. కాబట్టి భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం



ప్రతి భారతీయుడు అంబేద్కర్ సాక్షిగా అంకితం,పునరంకితం కావాలని చిలక.విజయ్‌కుమార్, మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి (ఆఫీస్ అడ్మిన్) బిల్లా సునీల్, ఎపిసిసి ప్రధాన కార్యదర్శి (బాపట్ల జిల్లా ఇన్‌చార్జి)గడ్డం.పాల్ విజయ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వర్‌రావు, బాషా తదితరులు పాల్గొన్నారు..

## సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్
### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన పాత బస్టాండ్ సమీపం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజలంతా కులమత భేదాలు లేకుండా సమ సమాజంలో జీవించాలని, దేశ పౌరులందరికీ అన్ని రంగాల లో సమాన అవకాశాలు వుండాలని కృషి చేశారని వివరించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు వైసీపీ పట్టణాధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి.ఎస్.ఖాజా మోహిద్దీన్, వైసీపీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు, జాతీయ మాల మహానాడు గోసా మనోహర్, ఎమ్మార్పీఎస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి"

పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి" కార్యక్రమం సోమవారం 14 న జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు 'డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్' చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన లేకుండా దేశ ప్రగతి సాధ్యపడదని అంబేద్కర్ గారు విశ్వసించారన్నారు. ఏప్రిల్ 14వ తేదీని దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటున్నామని తెలిపి,భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి కళాశాల విద్యార్థినులు సవివరంగా మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటు చేసిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ గారి చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల ఎస్సీ ఎస్టీ సెల్ అధికారి డాక్టర్ జయమ్మ, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, పి.డి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవం




బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ ఏప్రిల్ 14 సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని బద్వేల్ పట్టణ ంలోని నెల్లూరు రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పార్లమెంటు భారతీయ జనతా పార్టీ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు బిజెపి బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకట సుబ్బయ్య రాయల్, బిజెపి సీనియర్ నాయకులు కుప్పాలా నరసింహులు, సంజీవరెడ్డి, వనం నరసిం హులు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో బొమ్మన సుబ్బరాయుడు మాట్లాడుతూ ంబేద్కం జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించడం మనందరి బాధ్యత అన్ని తెలియజేశారు. ధర్మిశెట్టి వెంకట సుబ్బయ్య రాయల్ మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ గారు ఆర్థికవేత్త మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను గుర్తు చేశారు. టిడిపి సీనియర్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ దేశంలో ఏ చట్టాలు తయారు చేయాలన్నా రాజ్యాంగానికి లోబడే చేయాలని అటువంటి రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అంకితం ఇచ్చినటువంటి అంబేద్కర్ గారికి మనమందరం రుణపడి ఉన్నామని ఆయన తెలిపారు. ఆర్ఎస్ఎస్ సంఘ సేవక్ రామకోటి రాజు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని 2011 నుండి భారత ప్రభుత్వం ఆయన జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుప్పాల నరసింహులు, వనం నరసింహులు, సుబ్బారెడ్డి, రూరల్ అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, అట్లూరు మండలం సీనియర్ నాయకులు ఆంజనేయులు, భాజపా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ లో ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుక



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమ వారం భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సంద ర్భంగా సీనియర్ న్యాయ వాది కొండారెడ్డి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బంధేలా ఓబులేసు ఆధ్వ ర్యంలో అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లత, బాలాజీ, సుమంత్ కుమార్, వెంకట మౌళి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## ఆదర్శ మూర్తి అంబేద్కర్

### పట్టణ ట్రాఫిక్ సి. ఐ హాజీవల్లిబి

పులివెందుల అర్బన్ మేజర్ న్యూడ్ పులివెందుల పట్టణం లోని రమణప్ప సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ సెంటర్ నందు భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సీఐ హాజీ వల్లి, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, విజయానందన్ రెడ్డి,సురేష్ కుమార్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ హాజీ వల్లి మాట్లాడుతూ పేద విద్యార్థులు ప్రవేశ పరీక్షలలో రాణించడం కోసం స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషి ని కొనియాడుతూ ఉపాధ్యాయ బృందం ని ప్రత్యేకంగా అభినందించారు. ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగు జాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, అమర్ నాథ్ కంప్యూటర్స్ యజమాని అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## డా.బి.ఆర్.అంబేద్కర్ కి ఘన నివాళులు

### టీడీపీ సీనియర్ నేత మారెడ్డి జయ భరత్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది మారెడ్డి జయ భరత్ రెడ్డి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా"బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డా"బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి , మారెడ్డి జయ భరత్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా ,ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా ,న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గాంచిన మహామేధావి అంబేద్కర్ భారతదేశానికి ఎనలేని సేవలందించారని తెలిపారు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాం గంలోని ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా ముఖ్య మంత్రి.నారా చంద్రబాబునాయుడు పరిపాలన చేస్తున్నారని అన్నారు.. కార్యక్రమంలో ఎస్సి సెల్ మురళి, మునయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతితోనే సమ సమాజ నిర్మాణం సాధ్యం

### ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు పులివెందుల మండల అధ్యక్షులు వై .నవీన్ పులివెందులలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టి కర్తగా అంబేద్కర్ దేశ సార్వభౌమాధి కారాన్ని సమగ్రతను కాపాడటంలో నిబద్ధతతో కృషి చేశారని తెలిపారు మోడీ అంత్యోదయ సిద్ధాంతం ద్వారా అంబేద్కర్ ఆశయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో అంకిత భావంతో పని చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్య క్షులు రాజశేఖర్ సీనియర్ బిజెపి నాయకులు లక్ష్మయ్యగోవర్ధన్ పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలి

– వేంపల్లె, మేజర్ న్యూస్: ముస్లింలకు నష్టం కలిగించే వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. సోమవారం వేంపల్లె మండల ముస్లిం మైనార్టీ జెఏసి ఆధ్వర్యంలో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు స్థానిక మర్కస్ మసీదు వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా గాంధీ రోడ్డు, మైయిన్ బజార్, గాండ్ల వీధి, కడప రోడ్డు మీదుగా అంబేద్కర్ సర్కిల్ వద్దకు జాతీయ జెండాలు, ప్లేకార్డులు, ప్లేక్సీలతో ముస్లిం సోదరులు నల్ల జెండాలు, బ్యాడ్జీలు తీసుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి ముస్లిం సోదరులు పూలమాలలు వేసి నల్ల చట్టాలను అమలు చేయకుండా ప్రధాని మోఢీకీ బుద్ధి ప్రసాదించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసి సభలో మత పెద్దలు మాట్లాడుతూ కేంద్రంలోని మోఢీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తూట్లు పోడుస్తున్నట్లు చెప్పారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 15,16,24 25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే విధంగా ఆస్తులను కాపాడుకొనే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న నల్ల చట్టాలు వలన ముస్లిం, క్రిష్టియన్, ఇతర మతస్తులను గాయపరుస్తున్నట్లు చెప్పారు. లౌకిక వాదులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దురాగతాలపై సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు. పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఎంపిలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ స్పూర్తిని తుంగలో తొక్కి కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ముస్లిం ప్రజల ఆందోళనకు గురి చేస్తున్న వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మౌలానాలు, అంబేద్కర్ సేవా సమితి నాయకులు, ముస్లిం ప్రజలు, పాదర్స్ లు పాల్గొన్నారు

## మహిళల హక్కుల కోసం పదవికి రాజీనామా చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్

### టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షుడు మిద్దె మురళి




తొండూరు మేజర్ న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మిద్దె. మురళి మాట్లాడుతూ అంబేద్కర్ బతకాలను కుంటే గొప్పగా బ్రతికేటోడు కానీ అణగారిన పిల్లల కోసం చదువుల కోసం మహిళల హక్కుల కోసం ఒకానొక దశలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీని వెధవ రాలు అని గుడిలోకి కూడా రానిచ్చేవారు కాదని అయినా ఈ దేశానికి ప్రధాన మంత్రి అయ్యారంటే దానికి కారణం భారత రాజ్యాంగమే అని సాక్షాత్తు ఇందిరాగాంధీ చెప్పారు. మహిళా లోకమా మీరు ఇళ్లల్లో ఏమేమి ఫోటోలు పెట్టుకుంటారో తెలియదు కానీ మీకు సమాన హక్కులు కావాలని పోరాడింది మాత్రం అంబేద్కర్ మాత్రమే ఈ భూమి మీద నడిచిన దేవుడు అంబేద్కర్ అని వారు అన్నారు.




## ఘనంగా అంబేద్కర్ జయంతి

కడప లీగల్ – మేజర్ న్యూస్ బిజెపి ఆధ్వర్యంలో మంగళవారము స్థానిక ఆకుల వీధిలోని బిజెపి కార్యాలయంలో ఘనం గా అంబేద్కర్ జయంతి నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి సెక్రటరీ జి లక్ష్మణరావు మరియు జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు మండల ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు తుదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జేఎన్టీయూ కళాశాలలో అంబేద్కర్ జయంతి

పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన సేవను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలను, సంస్కరణలను రూపొందించారు. రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా నియమితులైన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చదువు ద్వారా చైతన్యాన్ని, రాజ్యాంగం ద్వారా హక్కులను, మానవత్వాన్ని అందించిన మహా నాయకుడు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. శేష మహేశ్వరమ్మ, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎం.సాంబయ్య, అధ్యాపక,అధ్యాపకేత్ర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవంతం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ ఆశయ సాధన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులతో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కోలాటం అన్నదాన కార్యక్రమంతో జయంతి వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో బద్వేల్ శాసనసభ్యురాలు డా" సుధా, కూటమి అభ్యర్థి. బొజ్జ రోషన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి, ముత్యాల ప్రసాద్ రావు, రాష్ట్ర ఎంఈఎఫ్ అధ్యక్షులు. ఓబులాపురం శోభన్ కుమార్ ,హెడ్మాస్టర్ తిరి వీధి జయరాములు.అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఉపాధ్యక్షులు లక్కినేని మల్లికార్జున, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేసు, ఎస్సీ సెల్ ముత్యాల చిన్న రాయుడు, డాక్టర్ మునయ్య ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్. జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్. వైస్ ఎంపీపీ సి భాష,ముత్యాల చెన్న రాయుడు, విద్యా, ఉపాధ్యాయ కార్మిక సంఘం నాయకులు విజయవంతం చేయడం జరిగినది.



## పురపాలక కార్యాలయంలోడా,బి.ఆర్.అంబేత్కర్ జయంతి వేడుకలు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ మున్సిపల్ కమిషనర్ డి రాముడు మున్సిపల్ ఇన్చార్జి వైయస్‌మనోహర్ రెడ్డితో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు డా,బి.ఆర్.అంబేత్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారని తెలియజేస్తూ ఈనాడు మనము ఇటువంటి ఉన్నత స్థానంలో ఉండటానికి కారణం ఆ మహనీయుడేనని అంతటి మహోన్నత వ్యక్తికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్.కె విద్యాసంస్థల్లో భారతరత్న డాక్టర్ భీంరావ్.అంబేద్కర్ జయంతి వేడుకలు

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడులోని ఎస్. కె విద్యాసంస్థల్లో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యాపకుడు మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆయన జయంతిని సమానత్వ దినోత్సవంగా, ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా భారతదేశం లోని మహిళలు, కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కొరకు ఆయన రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఈఓ షేక్ హెచ్.ఎం ఖాద్రి ఏవో పి వెంకట్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాసులు అధ్యాపక విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు ఘన నివాళి

పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యోగివేమన యూనివర్సిటీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, వై.వీ.యూ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్ సింహా, అమృత్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి వారు అందించిన కృషిని స్మరించుకున్నారు. భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు. అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫరీద్, అక్షయ్, రవి, తిరుమల రాజు, గిరి ప్రసాద్, అమృత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు టిఎన్ఎస్ఎఫ్ ఘన నివాళి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారత రత్న, రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన టిఎన్ఎస్ ఎఫ్ కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి కె.సిద్ధార్థ రాయల్, టి ఎన్ ఎస్ ఎఫ్ తలారి రంగనాథ్,పాదసారథి, వీం ప్రతాప్ ఘన నివాళి అర్పించారు.ఈ సంద ర్భంగా దేశానికి వారు అందించిన కృషిని స్మరించు కున్నారు. అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమాన వాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్. మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా, పెండ్లిమర్రి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంగటి పెద్ద గంగిరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు..ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరాని తనం సామాజిక వివక్షకు సమాన వాటా కోసం పోరాడిన కృషిని కొనియాడారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం - అంబేద్కర్ ఆశయాలను కోనసాగిద్దాం. డివైఫ్ఐ




జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ఆయన ఆశయాలు కొనసాగిద్దామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జమ్మలమడుగులో స్థానిక పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నాడు భారత స్వాతంత్రానంతరం రాజ్యాంగ ఫలాలు బడుగు బలహీన వర్గాలు అందరికీ అందాలనే లక్ష్యంతో రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.ఆయన రచించిన రాజ్యాంగ ఫలాలు కులమత ప్రాంతాలకతీతంగా అందరికీ సమాన అవకాశాలు అందాలన్నదే ఆయన లక్ష్యమన్నారు.కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సరికి రాజ్యాంగాన్ని ఇప్పటికే అనేక సవరణల పేరుతో మార్చేసింది అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేయాలని నెపంతో అనేక చట్టాలు తీసుకొనస్తూ మైనారిటీలపై ఆధిపత్యం చెలాయించాలని ధోరణితో మొండిగా వెళుతుందన్నారు. ఆయన స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య తులసిశ్వర్ యాదవ్ పట్టణ ఉపాధ్యక్షుడు సుబహాన్ నాయకుల ప్రసాద్ రెడ్డి శ్రీమన్నారాయణ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్.బి ఆర్ అంబేద్కర్



జమ్మలమడుగు మేజర్ న్యూస్:అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయునికి ఘన నివాళులు జమ్మలమడుగు సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు జి. ఏసుదాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావి భారతం ఎలా ఉండాలో రాజ్యంగ రచన ద్వారా ముందే నిర్దేశించిన దార్శనికుడు ముందుతరాలకు ఆదర్శంగా నిలిచిన మహెూన్నతనాయకుడు,సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, సమాజంలోని అసమానతలు తొలగిపోవడానికి కృషి చేసిన గొప్ప దార్శనికులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్134 వ జయంతి సందర్భంగా భారత దేశానికి ఆ మహనీయుడు అందించినసేవలను మరువలేము అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని కాంగ్రెస్ జిల్లా మాజీకార్యదర్శి బాలం సుబ్బరాయుడు పేర్కొన్నారు.లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు. అంబేద్కర్ ఆశయా లను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి,వారి ఆశయ సాధనకు కృషి చేయడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ ఉపాధ్యక్షుడు ఏ.వినయ్ కుమార్, అబ్రహం, పట్టణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్,నాగన్న, మరియు ఆటోవర్కర్స్‌యూనియన్ నాయకులు, దస్తగిరి, పురుషోత్తం ఆటో రంగం నాయకులు, మున్సిపల్ రంగం నాయకులు, మైకేల్, రవి,పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



సింహాద్రిపురం మేజర్ న్యూస్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తి సంస్కరణలు ప్రజలకు తెలియజేసేందుకు గ్రామాల లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సందర్భంగా సింహాద్రిపురం బూతు స్థాయి 16 బూతు స్థాయి హరిజనవాడ బూతుస్థాయి నందు కార్యక్రమంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచి హరిజనవాడ కాలనీ నందు అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా మన ప్రభుత్వం వికసిత్ భారత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు


## జమ్మలమడుగు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ పి.నాగేశ్వర రెడ్డి, రోటరీ క్లబ్ సెక్రటరీ బి.శ్రీనివాసులు రోటరీ సభ్యులు అందరూ కలసి భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించినట్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పాలనాగేశ్వర్ రెడ్డి శ్రీనివాసులు తెలిపారు. ఈ సంధర్భంగా ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మరియు రోటరీ క్లబ్ సభ్యు డు మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యంగ నిర్మాత, న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, అధ్యాపకుడు, అయిన శ్రీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలి అని సమాజంలో కుల వివక్ష కు తావు లేకుండా ,అలాగే ప్రతి ఒక్కరు సమాన హక్కులు కలిగి ఉండి అందరూ సమ న్యాయంతో జీవించేవిధంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్ మాట్లాడుతూ నిత్యం సమాజం కొరకు ఆయన చేసిన సేవలు అందరూ కొనియాడాలని అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్‌సభ్యులు సంజీవ రాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దేశం గర్వించే గొప్ప నాయకుడు అంబేద్కర్

### జనసేన పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ నల్లంశెట్టి నాగార్జున



జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారతదేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు, మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జమ్మలమడుగు జన సేన పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ నల్లం శెట్టి నాగార్జున పేర్కొన్నారు. ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్‌లో గల అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కట్టుబడి కృషి చేసిన మహానుభావుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. కులం, మతం, వర్గం అనే బేధం లేకుండా అందరికీ న్యాయం కల్పిం చేందుకు రాజ్యాంగం సమకూర్చారన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు ప్రభుత్వం ద్వారా పొందవలసిన హక్కులు రాజ్యాంగంలో పొందు పరచారన్నారు. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించి మన దేశ కీర్తి ప్రతిష్టలు ప్రజ్వరెల్లింపజేశారన్నారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు పవన్ కుమార్,వినయ్, ఉదయ్, సుధాకర్, కన్నయ్య, సన్నీ, నానీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళి

పులివెందుల మేజర్ న్యూస్ ప్రపంచం మేధావి ఆర్థికవేత్త భారతదేశపు నవ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎస్సీ,ఎస్టీ అసోసి యేషన్ అధ్యక్షులు ఏ.రామాంజనేయులు ఆధ్వర్యంలో పులివెందుల ఆర్టీసీ డిపోలో అంబేద్కర్ చిత్రపటానికి డిపో ఎంఎఫ్ శ్రీకాంత్, ఎస్టిఐ కుళ్లాయప్ప,డిసి యేషోబు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో అనుగారిన వర్గాల అభ్యున్నతికి హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన మరవలేని అదేవిధంగా లౌకిక రాజ్యం స్థాపనే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్ధంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ ఇదేనని అన్నారు.ఈ కార్యక్రములో యూనియన్ నాయకులు జయరామ్, యం.యం రెడ్డి,ఆర్.కెరెడ్డి ,సిపి రెడ్డి,రమణ, ఈశ్వరయ్య, డిపి రెడ్డి,పివివైస్ రెడ్డి,కేయంరెడ్డి, అధికారులు ఆర్.యం ఎస్ రెడ్డి,బుజ్జారమ్మ, సరస్వతి,సుహాసిని,ఆచారి విజిలెన్స్ అసోసియేషన్ నాయకులు మధు, రత్నం, నీలయ్య,కే ఆర్ మోహన్,విజీ నాయక్, బి యం నాయక్, యోహాన్, విజే యుడు, రవి, చిన్నప్ప, పెయింటర్ దాసు,బిసి నాయకులు వీరయ్య, నారాయణ, శ్రీనివాసులు,కుమార్,గోపాల్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రపంచ దేశాలకే మార్గదర్శి భీమ్ రావ్ అంబేద్కర్

## -టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్ రెడ్డి

జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారతదేశం అభ్యున్నతి కోసం ఎన్నో ఉన్నత స్థాయి పదవులు అధిరోహించి రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే మార్గదర్శిగా నిలిచిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంత గొప్ప మహనీయుడి134వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ రోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి టిడిపి,జనసేన, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పలువురు ప్రజలకు,కార్యకర్తలకు పంచారు.ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలోని రాజకీయాల్లో రాజకీయ చాణక్యుడుగా దిశా నిర్దేశం చేసే గొప్ప వ్యక్తిగా అంబేద్కర్ చరిత్రలోనిలిచారని ఆయనను కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా మరియు అభివృద్ధి అంశాలపై మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రఫిక్ పాషాతో చర్చించారు ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయం కేంద్రం సందర్శించారు.ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కడపజిల్లా పార్లమెంట్ ప్రతినిధి సిద్ధార్థ రాయల్, టిడిపిరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,ఎన్డీఏ కూటమి నాయకులు గోనా పురుషోత్తం



రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,లాయర్ ముని సుబ్బారెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్,ఎమ్మార్పీఎస్ నాయకులు,టిడిపి,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనతోనే సౌభ్రాతృత్వ భావన

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనతోనే దేశ పౌరుల మధ్య సౌభ్రాతృత్వ భావన ఏర్పడిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని పాండురంగ స్వామి దేవాలయం వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ రాజ్యాంగాలన్నీ క్రోడీకరించి భారతదేశానికి అంబేద్కర్ ధృడ రాజ్యాంగం అందించారని కొని యాడారు. ప్రజలంతా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అంబేద్కర్ బాటలో నడవాలని సూచిం చారు.



ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి పుల్లయ్య, దళిత సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు గాలిపోతుల సుదర్శన్, ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యర్రగుడి చంద్రబాబు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తలారి రమేష్, ఐహెచ్ సిఆర్ స్టేట్ సెక్రటరీ మేకల వెంకటన్న, చిన్న, తలారి ఓబులేసు, ప్రవీణ్, జర్మియా తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ ప్రతిభ కు నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్

## ఎంపీడీవో రామకృష్ణ

దువ్వూరు, మేజర్ న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణే నేటి ప్రతి భారతీయుని కర్తవ్యమని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ,దువ్వూరు పట్టణ టిడిపి అధ్యక్షులు పాపినేని రాంబాబు, టిడిపి నాయకులు తాహర్ హుస్సేన్, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, అందే శ్రీనివాసులు, జేస్టాది ఆశీర్వాదంలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులోని తెలుగుగంగ బంగ్లా ఆవరణంలో వెలసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. 134వ జయంతినివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ, మండల టీడీపీ నాయకులు మాట్లాడుతూ స్వయం కృషి,స్వీయ ప్రతిభతో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం కులాంతర వివాహాలను ఆయన ప్రోత్సహించారు. స్వయంగా తానే శారదా కబీర్ అనే బ్రాహ్మణ మహిళను రెండవ వివాహం చేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొలక వీరన్న, నవీన్ కుమార్, మండల కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.





# అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్


ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అసమానతలు దురహంకారం పై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జయరామిరెడ్డి కొనియాడారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీ లో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు రంగు రంగుల గోడలు కాదని పౌరుని నైతికభివృద్ధి నిజమయిన దేశాబివృద్ధి అని చెప్పిన మేధావి డాక్టర్ అంబేద్కర్ అన్నారు. అలాగే అసమానతలు దురహంకారం పై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. రాజ్యంగం కల్పించిన హక్కులను భవిష్యత్ తరాలకు అందించే విధంగా స్వేచ్ఛ సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ విద్య వి ప్రశ్నించేతాతవాన్ని మానవత్వన్ని శాస్త్రీయ దృక్పథన్నీ అలవార్చుకున్నప్పుడే నాకు మీరు ఇచ్చే నిజమైన నివాళులు అని వివరించారు. ఈ కార్యక్రమం లో ఆచార్య జయచంద్ర రెడ్డి, ఎన్ఎస్-ఎస్ కో ఆర్డినేటర్ సౌజన్య, హరినాథ్ రెడ్డి, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్త రాజకీయవేత్త సంఘసంస్కర్త అంబేద్కర్ : ఎంపీడీవో రామచంద్రారెడ్డి

మైలవరం మేజర్ న్యూస్: డాక్టర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా దొమ్మర నంద్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి సన్మానించడం జరిగింది.ఈ రోజున సర్పంచ్ జ్ఞానమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ ప్రముఖ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయవేత్త సంఘసంస్కర్త మరియు రాజ్యాంగ శిల్పి, అంటరానితనము కుల నిర్మూలన కోసం కృషి చేయడం జరిగింది. ఎంపీడీవో రామచంద్రారెడ్డి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఆత్మశైర్యంతో ముందుకెళ్లా లని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఖాదర్ వైస్ ప్రెసిడెంట్, రామ్మోహన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సమానత్వ సాధన కోసం పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్ : ఆచార్య పి. పద్మ



న్యాయ నిపుణుడిగా, విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, సామాజిక-సంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా మన దేశానికి సమాజానికి విశేషమైన కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అని యోగి వేమన విశ్వవిద్యాలయ ప్రధాన ఆచార్యులు ఎస్.రఘునాథ రెడ్డి, కుల సచివులు ఆచార్య పి.పద్మ కీర్తించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని యోగి వేమన విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి, తో కలసి కుల సచివూలు ఆచార్య పద్మ, డీన్ లు ఆచార్య ఎ.జి.దాము, ఆచార్య వై.సుబ్బరాయుడు, అడ్మీషన్ల డైరెక్టర్ డా టి.లక్ష్మీప్రసాద్, జర్నలిజం అధ్యాపకులు డా. తుమ్మలూరు సురేశ్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం స్థాపన జరగాలని పరితపించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేశారన్నారు. డాక్టర్ అంబేద్కర్ తన జీవితమంతా సమ సమాజ స్థాపన కోసం అంకితం చేశారని విశ్లేషించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను స్వీకరించి మన దేశ సమగ్రాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని ఆకాంక్షించారు. అకడమిక్ డీన్ ఆచార్య ఎ.జి.దాము, కామర్స్, మేనేజ్మెంట్ విభాగ డీన్ ఆచార్య వై.సుబ్బరాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూపరింటిండెంట్ శ్రీనివాస ప్రసాద్, టి.వీరకుమార్ రెడ్డి బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, స్కాలర్లు పాల్గొన్నారు..

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతికి వందనం

### ప్రిన్సిపల్ చెరసాల యోగాంజనేయులు




**వేంపల్లె, మేజర్ న్యూస్:** స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 135వ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి ,ప్రధమ న్యాయశాఖ మంత్రి ,దేశంలో ప్రముఖ న్యాయనిపునుడుగా, ఆర్థికవేత్తగా , సంఘసంస్కర్తగా ఆయన చేసిన సేవలు మరువలేనివని ,బడుగు బలహీన వర్గాలు ప్రేమగా బాబాసాహెబ్ అని పిలుచుకునే అంబేద్కర్ జీవితం నేటికీ ఎంతోమందికి మార్గ నిర్దేశం చేస్తూ దిక్సూచిగా ఉంటుందనుటలో అతిశయోక్తి కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది రాజారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయజ్యోతి




**కడప, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ కర్త భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడప ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, కడపలో డా. అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి ఆయన స్మృతులను గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ గారి ఆశయాలు, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పాత్రను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకుంటూ, సమాజంలో సమానత్వాన్ని స్థాపించేందుకు అందరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ ఆశయాల కోసం అడుగులేద్దాం

### రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించిన ఎస్టీయు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్టీయు రీజనల్ కోకన్వీనర్ ఆర్.రమణ ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని అంబేద్కర్ సర్కిల్ మరియు ఎస్టీయు భవన్ నందు అంబేద్కర్ విగ్రహానికి మరియు చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించిన తదనంతరం నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రమణ్యం మాట్లాడుతూ, ప్రపంచానికే తలమానికమైన రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చంద్రహాసరెడ్డి,జిల్లాకార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి,గురయ్య, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, ఆఫీస్ ఇంఛార్జి రాజ, సీనియర్ నాయకులు బాలరాజు, వాకా చంద్రశేఖర్, మండల ప్రధానబాధ్యులు పుల్లయ్య, సిద్దారెడ్డి, జిల్లాకౌన్సిలర్లు ఆనంద్, వినోద్, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలో త్రాగునీటి పైపు లీక్


### రోడ్డుపైకి మురుగునీరు - పట్టించుకోని అధికారులు - సిపిఎం మండల కార్యదర్శి నిరసన కార్యక్రమం




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల లోని రంగసముద్రం పంచాయతీ పరిధిలోని స్టేట్ బ్యాంక్ ముందు డ్రైనేజీ లో త్రాగునీటి పైపు లీకై కలుషితమైన నీరు రోడ్డుపైకి రావడంతో దుర్వాసన వస్తుందని పోరుమామిళ్ల మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి స్టేట్ బ్యాంక్ వద్ద తాగునీటి పైపు పగిలి పోవడంతో కలుషితమైన నీరు రోడ్డుపైకి పారుతూ ఉన్నాయన్నారు. దీనివల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొరపాటున ఈ కలుషితమైన నీటిని ప్రజలు తాగితే టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు రావడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్,రంగ సముద్రం పంచాయతీ సర్పంచ్, పోరుమామిళ్ల తాసిల్దార్, పంచాయతీ సెక్రెటరీ లు ఈ ప్రాంతంలోనే నివాసాలు ఉన్నారన్నారు. అలాగే హాస్పిటల్ మరియు సొసైటీ బ్యాంక్ లు కూడా ఈ ప్రాంతంలోనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం నుండి 15 ఫైనాన్స్ రూపంలో రంగ సముద్రం పంచాయతీకి లక్షల రూపాయల నిధులు వచ్చాయన్నారు. ఎస్టీ కాలనీ, గిరి నగర్ లలో సిమెంటు రోడ్లు లేవని తెలిపారు. పంచాయతీకి వచ్చిన నిధులతో ఎక్కడ ఖర్చు పెడుతున్నారో ఇంతవరకు తెలియదని, ఒక్క పని కూడా చేయలేదని తెలిపారు. ఇంటి పన్ను, నీటి పన్ను, అదే విధంగా ప్లాన్ అప్రూవల్ రూపంలో రంగసముద్రం పంచాయతీకి లక్షల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు, రెండంతస్తుల బిల్డింగ్ వరకు ప్లాన్ అప్రూవల్ ఇవ్వాల్సి ఉంటే ఈ పంచాయతీలో మాత్రం మూడు, నాలుగు, ఐదు అంతస్తుల భవనాలకు ప్లాన్ అప్రూవల్ ఇవ్వడం ద్వారా లక్షల రూపాయలు పంచాయతీకి ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రతి బిల్డింగ్ కు ఫైర్ సర్టిఫికెట్ ఉండాలని నిబంధన ఉన్నను చూసి చూడనట్టు వ్యవహరించడం తగదన్నారు. మూడు, నాలుగు, ఐదు అంతస్తుల భవనాలకు ప్లాన్ అప్రూవల్ ఇవ్వడం విడ్డురంగ ఉందన్నారు. వచ్చిన ఆదాయం ఎవరి జేబుల్లోకి వెళుతుందో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఓబులమ్మ రవి బాలు గురయ్యా ఫాతిమా జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరి వాడు..కొందరి వాడు కాదు..

### స్వయం కృషి కి,స్వీయ ప్రతిభ కు నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్ - రాజ్యాంగ పరిరక్షణే నేటి మన కర్తవ్యం
### బిరాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ పరిరక్షణే నేటి ప్రతి భారతీయుని కర్తవ్యమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో స్వర్గీయ అంబేద్కర్ 134 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వయం కృషి,స్వీయ ప్రతిభతో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం కులాంతర వివాహాలను ఆయన ప్రోత్సహించారు. స్వయంగా తానే శారదా కబీర్ అనే బ్రాహ్మణ మహిళను రెండవ వివాహం చేసుకున్నారు. అంబేద్కర్ అందరి వాడు. కానీ కొందరు పనిగట్టు కొని ఆయనను కొందరివాడుగా ప్రచారం చేస్తున్నారు. ఇది ఆయన ప్రతిష్టను తగ్గించడమే అవుతుందన్నారు. ఆయన సారథ్యంలో రచింపబడిన భారత రాజ్యాంగ సౌధం ప్రజా స్వామ్యం,లౌకిక వాదం, సామ్యవాదం,గణతంత్ర రాజ్యం అనబడే నాల్గు స్థంభాల మీద,న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం అనబడే నాల్గు దూలాల మీద నిర్మించబడింది. కాంగ్రెస్ పార్టీ ఇన్నాళ్లూ ఈ రాజ్యాంగ సౌధాన్ని కాపాడుతూ వచ్చింది. కానీ మోడీ పాలనలో ఈ స్థంభాలు, దూలాలు బీటలు వారుతున్నాయ్. ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగ సౌధం కూలి పోతుంది. కాబట్టి భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి భారతీయుడు అంబేద్కర్ సాక్షిగా అంకితం,పునరంకితం కావాలని తులసి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగ రాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** భారతదేశానికి దశ,దిశ మార్గదర్శకాన్ని చూపించి, ప్రపంచానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రూపొందించి గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ నరేన్ రామానుజుల రెడ్డి తెలిపారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ దేవదానం సహకారంతో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు అదేవిధంగా మూడు రోడ్ల కూడలి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నవ్యాంధ్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు శరత్ బాబు జిల్లా అధ్యక్షుడు సుధీర్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ నరసింహ మాదిగ టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు నామాల రఘు అంజి ఉదయ్ కిరణ్ డీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ బాలచంద్ర వికలాంగుల పోరాట సమితి మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు సేవా సమితి అధ్యక్షుడు శ్రీనివాసులు మదర్ తెరిసా సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి దిశ దశ మార్గదర్శకాని సూచించి ప్రపంచానికి ఆదర్శమైన రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావి అంబేద్కర్ అని కొనియాడారు భారతీయుల ఐక్యతను మత సామరస్యాన్ని చాటుతూ తాను చనిపోయి కూడా భారతీయుల్లో చిరస్మరణీయంగా నిలిచి నేటికి కూడా ఏమాత్రం గౌరవం తగ్గకుండా మన్ననలు పొందుతున్నటువంటి గొప్ప రాజకీయవేత అంబేద్కర్ అని తెలిపారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని కొనియాడారు తాను చిన్నతనంలో అంబేద్కర్ చిన్నతనంలో తనకు జరిగిన అవమానాలు మరి ఏ దళిత కుటుంబానికి జరగకూడదని అందరికీ సమాన ఫలాలు అందాలన్నదే ఆయన ముఖ్య ఉద్దేశం అన్నారు దేశంలోనే కాదు ప్రపంచ దేశాలు కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకుంటున్నాయని అంతటి గొప్ప నేత అంబేద్కర్ అని తెలిపారు సామాన్య వ్యక్తిగా జన్మించిన అంబేద్కర్ ప్రపంచ దేశాలలోనే అత్యధిక విగ్రహాలు కలిగిన శక్తి నిలిచారన్నారు చిన్నతనంలోనే అంటరానితనానికి, జాతి అహంకారానికి గురైన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు బాధపడకనే అన్నిటికీ చదువునే ఆయుధంగా మలుచుకొని సమాధానం చెప్పిన మహా మేధావి ఆయన అని తెలిపారు 32 డిగ్రీలు ఆయన సొంతం 15 భాషలు అనర్గలంగా మాట్లాడే వ్యక్తి అంబేద్కర్. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సమానత్వ దినంగా అంబేద్కర్ జయంతిని జరుపుకుంటుందని తెలిపారు. 2 సంవత్సరాల 11 నెలల 8 రోజుల్లో భారత రాజ్యాంగాన్ని పూర్తిచేసిన ఘనుడని ప్రపంచ దేశాల్లో అత్యంత పెద్ద రాజ్యాంగం ఆయన రచించిన భారత రాజ్యాంగం అని తెలిపారు ప్రతి ఒక్కరి హక్కులు రాజ్యాంగంలో చేర్చిన ఘనుడు అంబేద్కర్ అని ఆయన. ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని భారతదేశంలో ప్రతి ఒక్కరి ఆస్తి ఆయన అని కొనియాడారు ఒక్క ముక్కలో ఆయన వ్యక్తి కాదు, శక్తి కాదు, సమాజానికి మానవత్వం నేర్పిన మానవ రూపంలోని దేవుడని ఆయన భారత దేశంలో పుట్టడం మనందరి అదృష్టం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు బాబురావు మెరిన్ ప్రసాద్ రాంప్రసాద్ చెప్పలి రఘు అంజి రమణ తదితరులు పాల్గొన్నారు

